TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 07 ఆదివారం, ఫిబ్రవరి 01, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

## మన్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ స్ట్రాటజీ

## సీఎం రేవంత్ కీలక సూచనలు

**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అధికార కాంగ్రె స్ పార్టీ భావిస్తోంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ పట్టణపోరులోనూ అదే రిపీట్ చేయాలనుకుంటుంది. ఈ మేరకు వ్యూహాలకు పదును పెడుతో ంది. తాజాగా..మున్సిపల్ ఎన్నికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుండే సమీక్షా సమా వేశం నిర్వహి ంచారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయగా అందులో సీఎం రేవం త్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ జూమ్ మీటింగ్‌లో జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.మున్సిపల్ ఎన్నికల నివేదికను మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికలపై సీఎం మంత్రులకు కీలక సూచనలు చేశారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 90శాతం స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని టార్గెట్ నిర్దేశించారు. ఎక్కడా కూడా రెబల్స్ బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రెబల్స్ బరిలో ఉంటే



వారితో మాట్లాడని.. ఫిబ్రవరి 3న నామినేషన్లకు తుది గడువు ఉండటంతో ఆ లోపు వారితో విత్‌డ్రాలు చేయించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా రెబల్స్ పోటీలో ఉండొద్దని అలా ఉంటే.. పార్టీకి ప్రమాదమని హెచ్చరించారు. టికెట్లు రాని వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ అడంగా ఉంటుం దని.. నాయకులకు తగిన ప్రతిఫలం దక్కుం దని చెప్పారు.ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరనను న్నాయి. ఫిబ్రవరి 13న కౌంటింగ్, ఫిబ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగ నుంది. ఈ నెల 28న నామినేషన్ల ప్రక్రియ మొదలవ్వగా జనవరి 30న ముగిసింది. ఫిబ్రవరి 3న విత్ డ్రాలకు అవకాశం కల్పించగా.. చాలా చోట్ల రెబల్స్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీలు, ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగానై పట్టునిలుపుకోవాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి.

## సిట్ విచారణకు కేసీఆర్

- ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు సిట్ నోటీసులపై నేతలు,
- న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు
- సిట్ విచారణకు కేసీఆర్ హాజరయ్యే అవకాశం
- నిన్నటి నుంచి ఎర్రవల్లిలోనే ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్, జనవరి 31 :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిట్ విచారణకు హాజరుకావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠంగా మారింది. గత కొద్ది రోజులుగా నోటీసుల చుట్టూ జరుగుతున్న వివాదానికి తో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఎర్రవల్లి నుంచి నందినగర్‌కు..ప్రస్తుతం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్‌లో ఉంటున్న కేసీఆర్, ఆదివారం) ఉదయమే హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ నందినగర్‌లో గల తన నివాసానికి చేరుకో నున్నారు. నిబంధనల ప్రకారం 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారి నివాసం వద్దే విచారించాలనే నిబంధనను దృష్టిలో ఉంచుకుని, కేసీఆర్ తన ఇంట్లోనే అధికారులకు అందుబాటులో ఉండనున్నారు.కీలక సమావేశం తర్వాతే నిర్ణయం..సిట్ విచారణకు హాజరయ్యే ముందు కేసీఆర్ తన ముఖ్య అనుచరులు, న్యాయ నిపుణులతో భేటీ కానున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి రాజకీయంగా ఎలా ముందుకు



వెళ్లాలనే అంశంపై చర్చించనున్నట్లు సమాచారం. న్యాయవాదుల బృందంతో సమావేశమై, అధికారుల ప్రశ్నలకు ఎలా సమాధానం ఇవ్వాలి, చట్టపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించిన తర్వాతే మధ్యాహ్నం 3 గంటలకు అధికారులకు అందుబాటులోకి రానున్నారు. రాజకీయ ప్రాధాన్యత..కేసీఆర్ నివాసానికి (శుక్రవారం) అర్ధరాత్రి సిట్ అధికారులు నోటీసులు అంటించడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేసీఆర్ స్వయంగా విచారణకు సహకరించడం ద్వారా ప్రభుత్వానికి, పోలీసులకు ధీటైన సమాధానం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ల

### ఇంటర్ విద్యార్థులకు అలర్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంట ర్మీడియట్ ఎడ్యుకేషన్ 2026 విద్యా సంవత్స రానికి సంబంధించి ప్రాక్టికల్ పరీక్షల నిర్వహ ణకు సర్వం సిద్ధం చేసింది. తెలంగాణ ఇంటర్మీ డియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య మీడియా సమావేశంలో పరీక్షల షెడ్యూల్, ఇన్విజిలేషన్ కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధ నలను వివరిం చారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. 1440 కేంద్రాల ఏర్పాటు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1440 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పెల్ 1, స్పెల్2గా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నట్లు వివరి ంచారు. 2,74,007 మంది ఎంపీసీ విద్యా ర్థులు, 1, 33,415 మంది బైపీసీ విద్యార్థులు, 1,18,770 మంది వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయని చెప్పారు.




### కేసీఆర్ హయాంలో అవినీతికి

## పాల్పడ్డారు

**ఖమ్మం జిల్లా, జనవరి 31 :** కేసీఆర్ హయాంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. వారి అకౌంట్‌లు నింపుకోవాలని చూశారే తప్ప.. పేదల సంక్షేమానికి కృషి చేయలేదని ధ్వజమెత్తారు. రెండుసార్లు మాయమాటలు చెప్పి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వారి స్వలాభం కోసం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని ఎద్దేవా చేశారు.



ఏదులాపురం మున్సిపాలిటీ సాయి ప్రభాత్ నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పేదలందరికీ ఇళ్లు.తెలంగాణ వ్యాప్తంగా ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో 32 డివిజన్లను మొత్తం తామే కైవసం చేసుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కోసం పని చేస్తున్నామని వివరించారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇళు ఇవ్వలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో ఇళ్లు ఇచ్చామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇస్తామని భరోసా కల్పించారు.అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదవారి కష్టం తెలిసిన పెద్ద కొడుకుగా ఇక్కడి వారికి అన్ని సౌకర్యాలూ కల్పిస్తానని చెప్పుకొచ్చారు. గడిచిన రెండేళ్లలో ఏదులాపురం 5, 6 డివిజన్లలో రూ.19 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. ఎఫ్‌సీఐ గోడౌన్‌ను ఇక్కడ నుంచి తరలిస్తామని మంత్రి పేర్కొన్నారు.

### ముగిసిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ చివరి మీటింగ్

## మెగా బడ్జెట్‌కు ఆమోదం

**హైదరాబాద్, జనవరి 31:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త



వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది.

**బడ్జెట్ వివరాలు:**

**జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లు**

**జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు**

**రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు**

**జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లు**

**కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లు**

**విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లు**

నా బాధ్యత మరువను: మేయర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణను

## నిర్లక్ష్యం చేయొద్దు

**హైదరాబాద్, జనవరి 31 :** కేంద్ర ప్రభుత్వం రేపు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.



రేపటి పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణకు న్యాయం చేయాలి.కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ జనవరి 31:** , గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కీలక అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్‌లోని మౌలిక వసతుల సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఖాజాగూడ ప్రాంతంలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హానికరంగా మారిన విషయాన్ని వివరించారు. ప్రజలు అనేక కాలంగా దుర్వాసన, కాలుష్యం, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆ డంపింగ్ యార్డును తొలగించి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మేయర్ ని కోరారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమస్యలను సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఏఐ జాక్టో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

**మన మహతి న్యూస్ టేకులపల్లి**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని,టెట్ నుండి 2009కి ముందు నియమితులైన సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని,సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,పాఠశాలల విలీనం మూసివేతను నిలిపివేసి ఖాళీలను భర్తీ చేయాలని,జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని,కాంట్రాక్టు,తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలనే ప్రధానమైన డిమాండ్ల సాధన కొరకు ఫిబ్రవరి 5న ఏఐ జాక్టో ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించబోయే ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు,జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు. టిపిటిఎఫ్ టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి పూనెం సమ్మయ్య అధ్యక్షతన ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ! 2009కి ముందు నియమితులైన ఉపాధ్యాయుల ను టెట్ నుండి మినహాయించడానికి విద్యా హక్కు చట్టం 2009ను వెంటనే సవరించాలని,ఉద్యోగ ఉపాధ్యాయులకు



శాపంగా మారిన జాతీయ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి న్యాయం చేయాలన్నారు .ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పట్టభద్రులైనందున వారందరికీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ జాక్టో,టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఢిల్లీలో జరగబోయే నిరసన ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల కార్యదర్శి జి.నందా,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.వాల్యా నాయక్, ఉపాధ్యాయులు మోకాళ్ళ శ్రీనివాసరావు, డి.వీరన్న,కె.భిక్షమయ్య, కె.రమేష్,మోకాళ్ళ రాంబాబు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**- జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తా.**



**సంగారెడ్డి, జనవరి 31,మన మహతి న్యూస్...**సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రూపొందించిన 2026 డైరీని శనివారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం నూతన జీఓని తీసుకొచ్చి జర్నలిస్టులకు కలరాస్తుందని విమర్శించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు సాయినాథ్, ఉపాధ్యక్షులు ఎర్ర వీరేందర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, సునీల్, కోశాధికారి నాగభూషణం, పుండరీకం, లక్ష్మణ్, నర్సింలు, కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతల సాక్షిగా చిన్నారి హరిత సందేశం

**- ట్రైనీ డిఎస్పి అగర్వాల్ కు సమ్మక్క పేరుతో ఉన్న మొక్కను బహుమతిగా అందజేసిన నైనిక రజువా**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

మొక్కలు నాటి పరిరక్షించాలని పిలుపునిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రామవరం ప్రాంతానికి చెందిన చిన్నారి నైనిక రజువా ప్రత్యేక చైతన్యం కల్పిస్తోంది. సెయింట్ మేరీస్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఆమె దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రసంశలు లందుకున్న ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, గ్రీన్ మోటార్ వెహికల్ గార్డెన్,సింగరేణియన్ మొక్కల రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న నైనిక రజువా "ప్రకృతి హరిత దీక్ష -- భావితరాలకు రక్ష" నినాదంతో మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతరలో హరిత సందేశాన్ని వ్యాప్తి చేసింది.జాతర సందర్భంగా సమ్మక్క పేరుతో ఒక మొక్క, సారలమ్మ పేరుతో మరో మొక్కను తీసుకుని ప్రకృతి



హరిత దీక్ష కండువా ధరించి జంపన్న వాగు స్వాగత తోరణం వద్ద నుంచి మొక్కలు నాటాలని ప్రచారం చేసింది. గద్దెల వద్ద మొక్కలను సమర్పించేందుకు వెళ్లిన సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా ట్రైనీ డీఎస్పీ అగర్వాల్‌కు సమ్మక్క పేరుతో ఉన్న మొక్కను బహుమతిగా అందజేసింది. మరో మొక్కను తానే పరిరక్షిస్తానని తల్లులను ప్రార్థించింది. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న నైనికను ట్రైనీ డీఎస్పీ అగర్వాల్ అభినందించారు. గతంలో తిరుమల మెట్ల మార్గంలో కూడా హరిత ప్రచారం నిర్వహించిన ఆమె, అదే స్ఫూర్తితో మేడారం జాతరలో లక్షలాది భక్తుల మధ్య ప్రకృతి సందేశాన్ని పంచడం విశేషంగా నిలిచింది.

# చంద్రుగొండ ఎంఇఓ మహంకాళి సత్యనారాయణ పదవీ విరమణ

**- విశ్రాంత జీవితం.. ప్రశాంతంగా సాగాలి...**

**- శుభాకాంక్షలు తెలిపిన డిఇఓ బి.నాగమణి**

**మన మహతి న్యూస్ చంద్రు గోండ**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** చంద్రుగొండ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా హైస్కూల్ ఇన్‌చార్జ్ సీనియర్ హెచ్ఎం రామచందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి, సైదులు, నాగరాజు శేఖర్, సతీష్‌తో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. హైస్కూల్ ఉపాధ్యాయులు, మండలంలోని మరియు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కూడా తమ అభినందనలు తెలియజేశారు. అలాగే రేపల్లెవాడ సర్పంచ్, వార్డు సభ్యులు, పూర్వ విద్యార్థులు, మహంకాళి సత్యనారాయణ మిత్రులు, బంధుమిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు.

**- జిల్లా యస్.పి. శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.**



**సంగారెడ్డి, జనవరి 31,మన మహతి న్యూస్:** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ గారు సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాద్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ గారు అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



**మన మహాతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సీఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. బస్టాండ్, నల్ల జానమ్మ గుడి, చందాపూర్ వంటి 'బ్లాక్ స్పాట్స్'ను గుర్తించి, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించారు. హైవే, రోడ్ సేఫ్టీ అధికారులతో కలిసి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కీర్తిశేషులు భూక్యా బన్సీలాల్ రాథోడ్ గురించి వివరించిన వారు అజ్మీరా శ్రీరామ్






**హనుమకొండ జిల్లా జనవరి 31 న్యూస్**

1978 లో ఖూూా పాల్వంచ లో ప్లాంట్ అసిస్టెంట్ గా పనిచేస్తుంటే వారు ఎన్నో అవమానాలకు గురై, గిరిజనులకు సరైన ప్రాధాన్యత లేక, ఆఫీసుల యందు వీరికి సముచిత స్థానం ఇవ్వక ఎంతో ఇబ్బందులకు గురై... అంటరానితనాన్ని దూరం చేయడానికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయడానికి, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల కొరకు కీర్తిశేషులు బన్సీలాల్ రాథోడ్ 1978 లో గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం స్థాపించడం జరిగింది.... దీనివల్ల ఇంజనీర్స్, అకౌంట్స్,, ూడవీ లో పని చేస్తున్న ఎంతోమంది గిరిజనులు ఎన్నో లాభాలు పొందారు, భవిష్యత్తులో కూడా పొందుతారు. కావున వారిని మనం ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నది.. అందుకు వారికి జోహార్లు.... జోహార్లు.... జోహారుశ్రీ,, శే, భూక్య బన్సీలాల్ రాథోడ్ , 02-04-1946 నాడు రాములు నాయక్ - సువాలిభాయి పుణ్య దంపతులకు సర్వారం గ్రామం, సుజాతనగర్ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యందు జన్మించడం జరిగింది...1968 లో ఖూూా పాల్వంచలో ప్లాంట్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరడం జరిగింది.... అప్పుడు విద్యుత్ సంస్థల యందు ూు ఉద్యోగులకు సరైన ప్రాతినిధ్యం లేక, వివక్షకు గురవుతున్న కాలంలో 1978 లో భూక్య బిక్కులాల్, భూక్య బాబూలాల్, తేజ చంద్రు నాయక్, బానోత్ చోక్లా నాయక్ తో కలిసి ూుజుఔూ ను స్థాపించడం జరిగింది. మరియు 1998 లో అప్పటి సెక్రటరీ అయినటువంటి తో కొట్లాడి అసోసియేషన్ కు గుర్తింపు హోదా తీసుకురావడం జరిగింది... మరియు భూక్య బన్సీలాల్ రాథోడ్ ూు లైసెన్ ఆఫీసర్ హోదాలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రమంతటా తిరిగి ూు ఉద్యోగులకు =ూ= ను పాటించే విధంగా కృషి చేయడం జరిగింది....తరువాత భూక్య బన్సీలాల్ రాథోడ్ 1995 లో ఫోర్ మెన్ గ్రేడ్ × గా ఎ=ూ తీసుకొని 1995 నుండి 2000 సంవత్సరం వరకు పాల్వంచ మున్సిపాలిటీ చైర్మన్గా సేవలు అందించడం జరిగింది....26-09-2014 నాడు పరమవదించడం జరిగింది... అదేవిధంగా ఇప్పటి మన అసోసియేషన్ సభ్యులు అందరూ కూడా భూక్య బన్సీలాల్ రాథోడ్ ఆశయ సాధన కొరకు కంకణ బద్ధులై ఈ అసోసియేషన్ ను ముందుకు తీసుకు వెళ్లవలసిందిగా కోరుకుంటూ కృతజ్ఞతలతో వారి గొప్పతనాన్ని క్లుప్తంగా వివరించిన వారు శ్రేయోభిలాషి అజ్మీరా శ్రీరామ్ నాయక్ కంపెనీ జనరల్ సెక్రటరీ వరంగల్

# గాంధీ భవన్ లో జహీరాబాద్ పార్లమెంట్ పరిధి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం.

**పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, ఎంపి సురేష్ శెట్కార్.**







**సంగారెడ్డి, జనవరి 31,మన మహతి న్యూస్:**జహీరాబాద్ పార్లమెంట్ పరిధి లో మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, బి ఫార్మ్ పంపిణీ పై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన శనివారం గాంధీ భవన్ లో సన్నాహక సమావేశం జరిగింది. మంత్రులు దామోదర్ రాజనర్సింహ, అజారుద్దీన్,సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు షబ్బీర్ అలీ,ఎంపి సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు లు ఈ సమావేశం లో పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే కాంగ్రెస్ అభ్యర్థులకు ఆయా జిల్లా ల ఇంఛార్జి మంత్రుల చేతుల మీదుగా బిఫారాలు అందజేయాలని నిర్ణయించారు.గెలిచే అభ్యర్థులకే బి ఫార్మ్ అందజేయాలని, ఎలాంటి పైరవీల కు ప్రభావం కావద్దని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధి లో అన్ని మున్సిపల్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాల్సిందేనని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## డి ఏ వి స్కూల్లో సైన్స్--ఆర్ట్ ఎక్సపో ప్రారంభం



**మన మహతి న్యూస్ పాల్వంచ** పాల్వంచ పట్టణంలోని డి ఏ వి పాఠశాలలో సైన్స్, గణితం, ఆర్ట్ ఎక్సపో అట్టహాసంగా ప్రారంభమైంది.ప్రిన్సిపాల్ నైస్ షాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కేటీపీఎస్ ఏడీఎం--ఎస్ఈ జి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సుమారు 150 స్టాల్లను ఏర్పాటు చేసిన విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి ప్రదర్శనలు పిల్లల్లో జ్ఞాపకశక్తి, సృజనాత్మకత, పర్యావరణ అవగాహన, విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంచుతాయని తెలిపారు.ఆర్ట్ టీచర్ పి.సుశాంత్ కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీలో మండల ఆర్ట్, వేస్ట్ మెటీరియల్‌తో తయారు చేసిన ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 8వ తరగతి విద్యార్థి విన్ని నివేదిత రూపొందించిన పోస్టర్ పెయింటింగ్ సందర్శకులను ఆకట్టుకుంది. సోలార్ సిస్టమ్, వాటర్ మేనేజ్మెంట్, కాలుష్య నివారణ వంటి పలు విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సైన్స్, గణిత ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ ఫీల్డ్ సిబ్బందిపై మానసిక వేధింపులు

**- ఉద్యోగ సంఘాల ఆగ్రహం -- పోరుబాటకు సిద్ధం**





**మన మహతి న్యూస్ మేడ్చల్--మల్కాజిగిరి, జనవరి 31:**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బందిపై జరుగుతున్న మానసిక వేధింపులు, అవమానాలపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అధికారుల తీరును నిరసిస్తూ ఉద్యోగులు పోరుబాట పట్టేందుకు సిద్ధమయ్యారు.శుక్రవారం షాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ అధ్యక్షత వహించగా, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు నజీమా నేతృత్వం వహించారు. ఆత్మగౌరవాన్ని తుంగలో తొక్కుతున్నారు.సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆరోగ్య శాఖ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ (దుండిగల్) పరిధిలో పని భారం కంటే అధికారుల వేధింపులే ఎక్కువగా ఉన్నాయని ఉద్యోగులు ఆరోపించారు.ఒక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తన పరిధిని మించి వైద్యాధికారిలా వ్యవహరిస్తూ, ఫీల్డ్ సిబ్బందిని బహిరంగంగా దూషిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఒక ఏఎన్ఎమ్‌ను నిబంధనలకు విరుద్ధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా నియమించి, ఆమె ద్వారా ఇతర సిబ్బందిపై అనవసర జోక్యం, ఒత్తిడి తెస్తున్నారని ఉద్యోగులు ప్రశ్నించారు.కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: రవి ప్రకాశ్సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ..“ఉద్యోగుల ఆత్మగౌరవంపై దాడి జరిగితే సంఘం చూస్తూ ఊరుకోదు. ఫీల్డ్ సిబ్బందిని రక్షించాల్సిన వారే వారిని వేధించడం ఖండనీయం. కొందరికే అధిక ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన ఉద్యోగులను అవమానించడం సేవా నియమాలకు విరుద్ధం” అని తీవ్రంగా మండిపడ్డారు.ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని ఆయన హెచ్చరించారు.వినతిపత్రం సమర్పణఅనంతరం ఉద్యోగులు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అధ్యక్షులు రవి ప్రకాశ్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి యూనిట్ కార్యదర్శి అరుణ, కుత్బుల్లాపూర్ యూనిట్ కార్యదర్శి సత్యజ్యోతితో పాటు పెద్ద సంఖ్యలో ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క- సారలమ్మల గద్దెలను దర్శించుకున్న ఆర్యవైశ్య ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు దంపతులు



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి** లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రం పంచాయతీ ఆఫీస్ దగ్గర ఉన్న శ్రీ సమ్మక్క- సారలమ్మల గద్దెలను ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, వసుంధర షాపింగ్ మాల్ అధినేత తాటిపల్లి శంకర్ బాబు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తాటిపల్లి రాజేశ్వరి దంపతులు శనివారం దర్శించుకున్నారు. అమ్మవార్లకు ఎత్తు బంగారం మొక్కులు చెల్లించుకున్నారు. అమెరికాలో ఉన్న తమ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ ద్వారా అమ్మవార్ల దర్శనం కల్పించారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన లక్ష్మీదేవిపల్లి లోని శ్రీ సమ్మక్క- సారలమ్మ ల గద్దెలను దర్శించుకోవటం, పూజలు చేయడం అమ్మవారి కృపకు పాత్రులు కావటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా వారు చెప్పారు. జాతర కార్య నిర్వాహకులు గుడిపూడి ఆదిలక్ష్మి, కాంతమ్మ, రమాదేవిలు వారికి స్వాగతం పలికి,ఆదివాసీల సాంప్రదాయ రీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# బాలింతలు, గర్భిణులకు,102 అమ్మ ఒడి వాహనాలు

**రోడ్డు ప్రమాద బాధితులకు అండగా 108 అంబులెన్సులు**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్.**



నియోజకవర్గం నవజాత శిష్యులకు భరోసా మాత శిశువు అంబులెన్స్102 ఌ108 సేవలు వినియోగించుకోవాలి- జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్రలి నారాయణపేట జిల్లా: అత్యవసర వైద్యసేవలు అందించడంలో 108, 102 వాహనా లు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఈ వాహనాల ద్వారా లబ్ది పొందే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రులకు చేర్చే క్రమంలో ముఖ్య పాత్రగా102,108 వాహనాలు కీలక ప్రాత పోషిస్తుండగా గర్భిణులు, బాలింతలను క్రమం తప్పకుండా ప్రజలను పెద్దాస్పత్రులకు తీసుకెళ్లి వైద్యం చేయించి తిరిగి గమ్యస్థానాలకు చేర్చదంలో 102 వాహనాలదే ప్రముఖ పాత్ర, గర్భిణు లు బాలింతలు, అత్యవసర చికిత్స పొందే వారికి సంజీవనిలా ఉపయోగపడుతున్నాయి. 108కు ఫోన్ చేసిన వెంటనే నిమిషాల వ్యవధిలోనే రైడ్.... రైయ్ మంటూ రోగి వద్దకు చేరుకుంటుంది. నారాయణపేట జిల్లా వ్యాప్తం గా ప్రస్తుతం 108 వాహనాలు 10, మరియు జిల్లాలో 102 వాహనాలు 8, జిల్లా కేంద్రంలో 1 మాతా శిశువుఅంబులెన్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. నారాయణపేట జిల్లాలోని వివిధ మండల కేంద్రంలో ప్రధాన ఆస్పత్రి దగ్గర ఉండి అత్యవసరంగా ఎవరు కాల్ చేసినారు తక్షణమే రంగడుతున్న సలకు చేరుకొని క్షతగాత్రులను గర్భిణీ స్త్రీలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారు 24ఇ7 గంటలు అందుబాటులో ఉండి ఏ సమయంలోనైనా అత్యవసర ఆయన కోసం 108 కాల్ చేసిన మారుమూల ప్రాంతాలకు సైతం సకాలంలో వెళ్లి రోగులనుఆస్పత్రులకు తరలిస్తున్నారు. పేద, మధ్యతరగతి, ధనవంతులు అనే తారతమ్య భేదం లేకుండా ఈ వాహనాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుంటు న్నారు. నిత్యం మండలం నుంచి పదుల సంఖ్యలో రోగులు ఇతర ఆసుపత్రులకు వెళు తున్నారు. 108, 102 వాహనాల సేవలు అమోఘమని పలువురు సిబ్బంది సేవలను అభినందించారు, 108 వాహనాల్లో ప్రసవించిన దాఖలాలు రూడా ఉన్నాయి.

## మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉన్నందున సోమ వారం జిల్లాలో “ప్రజావాణి రద్దు” : కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ జనవరి 31 ప్రతినిధి:-** మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉన్నందున సోమ వారం జిల్లాలో “ప్రజావాణి రద్దు” : కలెక్టర్ మను చౌదరితెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలు-2026 కు సంబంధించి ఎన్నికల నియమావళి పాటించవలసి ఉన్నందున మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో తేది: 02-02-2026 సోమ వారం జరగవలసిన “ప్రజావాణి” ని రద్దు చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించగలరని కలెక్టర్ సూచించారు.

# మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు





**మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ జనవరి 31 ప్రతినిధి:-** మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు.శనివారం మూడుచింతలపల్లిలోని జగన్గూడలో గల తెలంగాణ మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ ను ఎన్నికల నోడల్ ఆఫీసర్ సాంబశివరావుతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, కౌంటింగ్ సెంటర్లలో కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాల పై పలు సలహాలు సూచించారు. సెంటర్ల వద్ద తగిన బందోబస్తుతోపాటు స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవేక్షణకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపల్ కమీషనర్ పవన్ కుమార్, మూడుచింతలపల్లి తహాసీల్దారు ఇద్రిస్, పాల్గొన్నారు.

# రాజపురం గ్రామంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**- ప్రజల సంక్షేమం కోసం కృషి: సర్పంచ్ వజ్జ రామకృష్ణ**

**మన మహతి న్యూస్ పాల్వంచ** రాజపురం గ్రామంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారంరాజపురం



గ్రామంలో తక్కువ ఓల్టేజ్ కారణంగా వాషింగ్ మిషన్లు, మోటార్లు పనిచేయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వెంటనే స్పందించి కరెంట్ శాఖ డి.ఇ, ఎ.ఇలతో చర్చించి కోర్స చేపల చెరువు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించినట్లు కిన్నెరసాని సర్పంచ్ వజ్జ రామకృష్ణ తెలిపారు. దీంతో గ్రామంలోని విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగా, ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సుందరయ్య మాస్టారుకు ఘనంగా పదవి విరమణ సన్మానం



**మన మహతి న్యూస్ టేకులపల్లి**
మూడు దశాబ్దాలకు పైగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు పాఠశాలల్లో సేవలందిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పి భావి పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు సుందరయ్య అలియాస్ సుందర్ పదవి విరమణ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) టేకులపల్లి మండల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంపిపిఎస్ లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో మండల అధ్యక్షుడు బానోత్ రామరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ సుందర్ ప్రగతిశీల భావాలు, జానపద కళా--సంగీత నైపుణ్యంతో విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాలు బోధించి అందరి హృదయాలను గెలుచుకున్న ఆదర్శ ఉపాధ్యాయుడని కొనియాడారు. జిల్లా సాంస్కృతిక విభాగ కన్వీనర్‌గా ఉపాధ్యాయులకు అనేక సేవలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో పూనెం సమ్మయ్య, వాసం భాస్కరరావు, పూనెం నాగేశ్వరరావు, జి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

**- బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకుంటే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు.**
**- ఆపరేషన్ స్మైల్ -లో 133 మంది బాల కార్మికుల విముక్తి.**
**- ఆపరేషన్ స్మైల్ ను విజయవంతంగా నిర్వహించిన బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్.**







**సంగారెడ్డి ,జనవరి 31,మన మహతి న్యూస్:**
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా గడిచిన నెల రోజులుగా అనగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే "ఆపరేషన్ స్మైల్ -- ౹××" అని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలలో బాల కార్మిక వ్యవస్థ ఒకటని అన్నారు. 5 నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు కార్మికులుగా పనిచేస్తే వారిని బాల కార్మికులుగా పరిగణిస్తారని, బాలలను కార్మికులుగా నియమించడం వారి ప్రాథమిక హక్కుకు భంగం కలిగించినట్లేనని అన్నారు.వ్యవసాయం, గనులు, తయారీ, నిర్మాణ రంగం, పరిశ్రమలు, కర్మాగారాలు, హోటళ్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, బిక్షాటన తదితర రంగాలలో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని, బాలలు కార్మికులుగా కొనసాగడం వల్ల వారు భవిష్యత్తులో ఉన్నతమైన జీవితం గడపే అవకాశాలు కోల్పోతారని, సరైన విద్య లేకపోవడం వలన ఉపాధి అవకాశాలు దూరమవుతాయని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో రాణించాలంటే విద్యతో పాటు సరైన పోషకాహారం, ఆటలలో చురుకుదనం, తోటి విద్యార్థులతో పోటీపడే సామర్థ్యం అవసరమని అన్నారు. బాల కార్మికులుగా మారడం వలన సరైన మార్గదర్శనం, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహకారం లేక పలువురు బాలలు నేరాల వైపు మళ్లే ప్రమాదం ఉందని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నారులే దేశ ప్రగతికి పునాది అని, అభివృద్ధిలో పరుగులు పెడుతున్న ఈ హైటెక్ యుగంలో కూడా బాల కార్మిక వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని నాశనం చేస్తోందని అన్నారు. బాల కార్మికులు లేని, ఆరోగ్యవంతమైన పిల్లలతో కూడిన దేశమే అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. , బాల కార్మిక వ్యవస్థకు ప్రధాన కారణాలుగా పేదరికం, నిరక్షరాస్యత, తక్కువ ఆదాయం, కనీస అవసరాలు తీర్చలేని పరిస్థితుల్లో అనేక కుటుంబాలు తమ పిల్లలను పనుల్లోకి నెట్టివేస్తున్నాయని, చిన్నారులు చిన్న చిన్న చేతులతో బతుకుబండిని లాగుతూ, అనారోగ్యాలకు గురవుతున్నారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థ అనే కబంధ హస్తాల నుంచి చిన్నారులను విముక్తి చేయాలనే లక్ష్యంతో 2014 నుండి ప్రతి సంవత్సరం జనవరి నెలలో "ఆపరేషన్ స్మైల్", జూలై నెలలో "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమాలను పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలలను పనిస్థలాల నుంచి రక్షించి, పాఠశాలలో చేర్చడం, తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల చెంతకు చేర్చుతూ బాధిత చిన్నారులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.ఎవరైనా బాల కార్మికులు కనిపించినా, లేదా ఎక్కడైనా బాలలు పని చేస్తున్నట్లు సమాచారం ఉన్నా చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా అత్యవసర నెంబర్ 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ప్రజలను కోరారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను వెట్టిచాకిరికి గురి చేయడం, బలవంతంగా బిక్షాటన చేయించడం, పశువుల కాపరులుగా, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫారాలు తదితర ప్రదేశాల్లో పని చేయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ విధమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.ఈ సంవత్సరం ఆపరేషన్ స్మైల్ -- ౹××లో భాగంగా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 93 కేసులు నమోదు చేసి, 122 మంది బాలలు, 11 మంది బాలికలు మొత్తం - 133 మంది బాల కార్మికులను రక్షించి విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వివిధ శాఖలకు చెందిన అధికారి, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు హృదయపూర్వకంగా అభినందించారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** టీఎస్టీటీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు. వేసవికాలంలో నిర్వహించిన టాస్ పరీక్షల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, 2020 సంవత్సరంలో మధ్యాహ్న భోజన విధుల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు కూడా సంపాదిత సెలవులు ఇవ్వాలని కోరారు.అలాగే సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని, రెండు సంవత్సరాల క్రితం వేసవి సెలవుల్లో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్యా మోహన్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సభావత్ బాలకృష్ణ చౌహన్, పాల్వంచ మండల ప్రధాన కార్యదర్శి కొర్ర బాబురావు, బూర్గంపాడు మండల నాయకుడు ఇస్లావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిఓ, ఎపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు అందించారు.






**మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ జనవరి 31 ప్రతినిధి:-**
తెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలు-2026 లో భాగంగా ప్రిసైడింగ్ అధికారి , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహాణ విధులలో ఏవేని సందేహాలున్న హ్యాండ్ బుక్ ద్వారా, జోనల్ ఆఫీసర్లతో నివృత్తి చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిఓ, ఎపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఇవి బ్యాలెట్ బాక్స్ ఎలక్షన్స్ కాబట్టి చాలా జాగ్రత్తగా వ్యవహారించా లన్నారు. మొత్తం ఓటింగ్ లెక్కలు సరిగ్గా నిర్ధారించుకోవాలని, అందులో ఆడ, మగ ఓటర్ల లెక్కింపులో తప్పులేకుండా రిజస్టర్ తో పాటు ట్యాలీ అయ్యేలా చూడాలన్నారు. ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన ప్రతి ప్రొఫార్మా ముఖ్యమైనదని, అందులో ప్రతి ప్రొఫార్మా పూరించి జాగ్రత్తగా అందించాలన్నారు. ఎవరితోను వాదనలు చేయకుండా ప్రశాంతంగా ఓటింగ్ పూర్తి చేయాలన్నారు. ఏదైన సమస్యాత్మకంగా ఉందనిపిస్తే పోలీసు వారికి, జోనల్ ఆఫీసర్లకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ బూతులలో అవసరమైన మౌలిక సదుపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నిర్వహణ నోడల్ అదికారి విజయ్ కుమారి, మాస్టర్ ట్రైనర్లు మురళీ, వేణు , పిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.జ

# ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రామకృష్ణ

**- అభివృద్ధి పనులు,మౌలిక వసతుల పై వినతి చేసిన సర్పంచ్**




**మన మహతి న్యూస్ భద్రాచలం** గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో సర్పంచ్ భేటీఐటిడిఏ భద్రాచలం ఎగ్జిక్యూ టివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్‌ను సర్పంచ్ వజ్జ రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగుదల తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది.ఈ కార్యక్రమంలో వజ్జ శ్యామ్, వజ్జ విక్రమ్, గుమ్మడి ప్రతాప్ పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**- గొల్లపూడిలో అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన తెదేపా శ్రేణులు!**





**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.1 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై సభ్య సమాజం తలదించుకునే రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మను మైలవరం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు.మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపు మేరకు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. రాజకీయ నాయకుని ముసుగులో ఉండి ఇటువంటి వారు వైసీపీలో ఎందరో ఉన్నారని,పథకం ప్రకారం కుట్రపూరితంగా మాట్లాడుతూ వున్నారన్నారు. తీవ్ర అసభ్యకర పదజాలంతో మదమెక్కిమాట్లాడిన అంబటి రాంబాబును,ఇతనికి అండగా ఉంటున్న వైసీపీని భూస్థాపితం చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఏడు పదుల వయస్సులో నవ్యాంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారన్నారు.
ఆయనపై ఇలా మాట్లాడటం చూస్తుంటే చాలా బాధ కలుగుతుందన్నారు. రాజకీయ నాయకుని వేష ధారణలో ప్రజాసేవ ముసుగు తొడుక్కున్న అంబటి రాంబాబు లాంటి చీడపురుగుల నియంత్రణ కోసం చట్టాలను సవరించాలని అన్నారు. ఇదే పంథాలో ఎంతోమంది వైకాపా నాయకులు ఉన్నారని,ఏరా-రారా-పోరా-అంటూ వ్యాఖ్యలు చేసే వారిపై కూడా కఠినంగా వ్యవహరించాలని కోరారు.
పబ్లిసిటీ కోసం ఎలా పడితే అలా మాట్లాడే వారిని నియంత్రించాల్సిన అంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఎన్నిక

**ముంబై:** దివంగత ఎన్‌సీపీ చీఫ్ అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ ఎంపీ సునేత్ర పవార్ ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేత గా ఏకగ్రీవ ంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో శనివారంనాడు ఎన్‌సీపీ ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపరిచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. అజిత్ పవార్ స్థానంలో రాష్ట్ర మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర పవార్ సాయంత్రం 5 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీంతో మహారాష్ట్రలో తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా ఆమె రికార్డు నెలకొల్పనున్నారు.సునేత్ర పవార్ 2024 లోక్‌సభ ఎన్నికల వరకూ అంతగా ప్రచారంలోకి రాలేదు. ఆ ఏడాది బారామతి నుంచి ఎన్‌సీపీ అభ్యర్థిగా ఆమె పోటీ



చేశారు. అయితే ఎన్‌సీపీ (ఎస్‌పీ) ఎంపీ సుప్రియా సూలే చేతిలో ఆమె ఓడిపోయారు. అనంతరం రాజ్యసభకు సునేత్ర ఎన్నికయ్యారు.అజిత్ పవార్ మరణానంతరం ఎన్‌సీపీ వర్గాలు విలీనం కానున్నాయనే ప్రచారం జరిగింది. మహాయుతి కూటమిలో సునేత్ర చేరుతారా లేదా అనేది తమకు తెలియదని ఎన్‌సీపీఎస్‌పీ, శరద్ పవార్ కుటంబ సభ్యులు తెలిపారు. అజిత్ పవార్ కుటుంబం, పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా బీజేపీ సపోర్ట్ చేస్తుందని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వ్యాఖ్యానించారు. సునేత్ర ప్రమాణస్వీకారం విషయం మీడియా ద్వారానే తనకు తెలిసిందని శరద్ పవార్ మీడియాకు శనివారంనాడు తెలిపారు. ఎన్‌సీపీ, ఎన్‌సీపీఎస్‌పీ వర్గాలు విలీనం కావాలని అజిత్ పవార్ ఆశించారని, ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగుతాయని వివరించారు.

# బంగాల్‌లో టీఎంసీ సర్కార్ ఉంటే దేశానికే ముప్పు

**బంగాల్ :** బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బంగాల్‌లో టీఎంసీ ప్రభుత్వం 'చొరబాటుదారులకు ఆశ్రయం' కల్పిస్తోందని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేశ భద్రతనే పణంగా పెడుతోందని ఆయన మండిపడ్డారు. ఉత్తర 24 పరగణాల జిల్లా బరాక్‌పుర్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. 'మా, మట్టి, మనుష్' (అమ్మ, మట్టి, మనిషి) నినాదంతో అధికారంలోకి వచ్చిన మమత పాలనలో, నేడు ఆ మూడూ ప్రమాదంలో పడ్డాయని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మమత ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, దేశ రక్షణ కోసం బంగాల్‌లో బీజేపీ జెండా ఎగరడం అత్యవసరమని అమిత్ షా తేల్చిచెప్పారు.'మా, మట్టి, మనుష్', అన్నీ ప్రమాదంలోనే!మమత బెనర్జీ స్లోగన్‌ను ఉదహరిస్తూ అమిత్ షా విశ్లేషించారు. "మమత దీదీ 'మా, మట్టి, మనుష్' నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ నేడు బంగాల్‌లో ఈ మూడూ సురక్షితంగా లేవు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు. వారికి భద్రత కరవైంది. బంగాల్ నేలను చొరబాటుదారులు మింగేస్తున్నారు. ఇక్కడి సామాన్య ప్రజలు మమత సిండికేట్ ఆగడాలతో, దోపిడీలతో నలిగిపోతున్నారు" అని షా విమర్శించారు.అమిత్ షా తన ప్రసంగంలో చొరబాట్ల అంశాన్ని ప్రధానంగా లేవనెత్తారు. ఇది కేవలం రాష్ట్ర సమస్య కాదని స్పష్టం చేశారు."బంగాల్‌లో చొరబాటుదారులు యథేచ్ఛగా వస్తున్నారు. ఇది ఇప్పుడు కేవలం బంగాల్ సమస్య కాదు, మొత్తం దేశ



భద్రతకే ముప్పుగా మారింది. సరిహద్దుల్లో కంచె వేయడానికి భూమి ఇవ్వాలని కోర్టులు ఆదేశించాయి. అయినా సరే మమత ప్రభుత్వం సరిహద్దు భద్రతా దళానికి భూమి ఇవ్వడం లేదు. ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారు. ఎందుకంటే ఆ చొరబాటుదారులు టీఎంసీకి ఓటు బ్యాంకుగా మారారు" అని అన్నారు. "రాష్ట్రంలోని పోలీసులు, అధికారులు అక్రమ వలసదారులను అడ్డుకోవడం లేదు. నకిలీ పత్రాలు సృష్టించి వారిని దేశమంతటా పంపిస్తున్నారు. దీనివల్ల దేశంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి." అని ఆరోపించారు. రావణుడిలా అహంకారంమమత బెనర్జీ తీరును రామాయణం లోని రావణుడితో పోల్చుతూ షా వ్యాఖ్యలు చేశారు. "రాముడు సముద్రంపై వారధి కడుతున్నప్పుడు, ఈ భూమ్మీద నన్ను ఓడించ వారే లేరని రావణుడు అహంకరించి అనుకున్నాడు. కానీ ఏం జరిగిందో అందరికీ తెలుసు. మమత జీ, మీరు కూడా అలాగే అనుకుంటున్నారు. కానీ ఈసారి బీజేపీ సునామీని ఆపలేరు. వచ్చే ఎన్నికల్లో మాకు 50 శాతానికి పైగా ఓట్లు వస్తాయి. భారీ మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది" అని జోస్యం చెప్పారు. "కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150వ వార్షికోత్స వాన్ని ఘనంగా జరపాలని నిర్ణయించింది. కానీ పార్లమెంటులో దీనిపై చర్చను టీఎంసీ ఎంపీలు అడ్డుకున్నారు. కేవలం చొరబాటుదారులను సంతోష పెట్టడానికే మమత ఇలా చేస్తున్నారు. వందేమాతరాన్ని వ్యతిరేకి ంచడం అంటే మోదీని వ్యతిరేకించడం కాదు, బంగాల్‌ను, భారతదేశ గౌరవాన్ని అవమానించడమే" అని మండిప డ్డారు.అవినీతి మంటలుబం గాల్‌లో అవినీతి ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి ఇటీవలి అగ్నిప్రమాదాన్ని షా ఉదహరించారు. "ఇటీవల ఆనందాపుర్‌లోని మోమో ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగింది. అది ప్రమాదం కాదు, మమత సర్కార్ అవినీతి ఫలితం. ఆ ఫ్యాక్టరీ యజమానులను ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదు? వారు అధికార పార్టీకి సన్నిహితులు కాబట్టే వదిలేశారా? అసలు బంగాల్‌లో పరిపాలన ఉందా?" అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో అవినీతి మచ్చన్న మంత్రులకు టికెట్లు ఇవ్వొద్దని సవాల్ విసిరారు. టీఎంసీ బెదిరింపులకు మతువా నమశూద్ర వర్గాలు భయపడొద్దని షా ధైర్యం చెప్పారు. వారి ఓటు హక్కును ఎవరూ లాక్కోలేరని భరోసా ఇచ్చారు. బంగాల్‌లో 'దేశభక్తుల ప్రభుత్వాన్ని' స్థాపించడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# శాసనసభాపక్షనేతగా సునేత్ర పవార్- మహా డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం ఎప్పుడంటే


**మహారాష్ట్ర :** ఎన్‌సీపీ అధినేత, దివంగత అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ ఎంపీ సునేత్రా పవార్ మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమం త్రిగా ప్రమాణం చేసేందుకు రంగం సిద్ధమైంది. సాయంత్రం 5 గంటలకు ఆమె ప్రమాణం చేయనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. శనివారం తెల్లవారుజామున బారా మతి నుంచి ముంబయి చేరుకున్న సునేత్రా పవార్‌ను ఆ పార్టీ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు సునేత్రా పవార్‌ను కలిశారు. ఆ తర్వాత మధ్యాహ్నం జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో సునేత్రా పవార్‌ను ఎన్‌సీపీ నేతగా ఎన్నుకున్నారు.2024 వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న సునేత్రా పవార్ గతేడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎన్‌సీపీ తరఫున బారామతి నుంచి పోటీ చేసి ఎన్‌సీపీ-ఎస్‌పీ వర్గం అధినేత శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత ఎన్?సీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికయ్యారు.ఉపముఖ్యమంత్రిగా సునేత్ర పవార్! మరోవైపు, ఎన్‌సీపీ మహారాష్ట్ర యూనిట్ చీఫ్ సునీల్ తట్కరే మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌ను కలిసి సునేత్ర పవార్‌ను శాసనసభాపక్ష నాయకురాలిగా నియమిస్తూ జారీ చేసిన లేఖను అందజేస్తారని పేర్కొన్నారు. శాసనసభాపక్ష సమావేశం మధ్యాహ్నం 2 గంటల ు జరగిందని, ఆ సమావేశంలో ఆమెను నాయకురాలిగా ప్రకటిం చామని చెప్పారు. మరోవైపు, ఎమ్మెల్యేల పార్టీ సమావేశానికి ముందు, ఎన్‌సీపీ నాయకులు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే



దివంగత అజిత్ పవార్ అధికారిక నివాసంలో సునేత్ర పవార్‌ను కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై ఆమెతో చర్చలు జరిపా రు. శాసనసభాపక్ష సమావేశానికి ముందు ఎన్‌సీపీ నాయకులు దివంగత అజిత్ పవార్‌కు నివాళులర్పించారు.అలాంటి పరిస్థితుల్లోనూ వారు అవకాశాల కోసం చూస్తున్నారు!ఇదిలా ఉండగా, శివసేన నాయకుడు సంజయ్ రౌత్ అధికార బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఎన్‌సీపీ అధినేత, మహారాష్ట్ర ఉపముఖ్య మంత్రి అజిత్ పవార్ మరణంలోనూ బీజేపీ అవకాశాల కోసం చూస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అజిత పవార్ భార్య సునేత్రా పవార్ ఉపముఖ్యమ ంత్రిగా ప్రమాణం చేసే ప్రస్తావనపై మట్లాడానికి ఆయన నిరాకరించారు. "అజిత్? పవార్ సంతాప దినాలతో బీజేపీకి సంబంధం లేదు. వారు అంతటి బాధాకరమైన పరిస్థితిలో ఉన్నా, వారు మాత్రం అవకాశాల కోసం ఎదురుచూ స్తున్నారు. ఈ విషయం గురించి మాట్లాడానికి ఇది సరైన సమ యం కాదు. సంతాప దినాలు ముగిసిన తర్వాత నేను ఈ విష యం గురించి చర్చిస్తాను." అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి విషయంపై శరద్ పవార్ చేసిన వ్యాఖ్యల గురించి విలేకరి ప్రశ్నించారు. ఆ సమాచారం కేవలం బీజేపీ అగ్రనాయ కులు లేదా ఎన్‌సీపీ నాయకులకు తెలిసి ఉండవచ్చని ఆయన చెప్పారు.విలీనానికి అజిత్ అనుకూలంగా ఉండేవారు! అంతకుముందు, ఎన్‌సీపీ నాయకుడు అజిత్ పవార్ ఆకస్మిక మరణం నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తదుపరి పరిణా మాలపై తీవ్ర చర్చ నడిచింది. ఈ క్రమంలో అజిత్ పవార్ చిన్నా న్న శరద్ పవార్ స్పందించారు. ఎన్‌సీపీ రెండు వర్గాలు విలీనా నికి అజిత్ అనుకూలంగా ఉండేవారని గుర్తుచేసుకున్నారు. అయి తే, విలీనంపై అంతకుముందే చర్చలు జరిగాయని, ఫిబ్రవరి 12న రెండు వర్గాలు కలిసిపోవాలని అజిత్ కోరుకున్నాడని వెల్లడించారు. కానీ, దురదృష్టవశాత్తూ విమాన ప్రమాదంతో ఆ చర్చలు ఆగిపోయాయని వ్యాఖ్యానించారు. ుహారాష్ట్రలో అధికారిక కూటమి మహాయుతిలో ఎన్‌సీపీ భాగం. ఇప్పుడు అజిత్ పవార్ స్థానంలో సునేత్ర డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేస్తే ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె నిలుస్తారు. శనివారం సాయంత్రం కార్యక్రమం జరగనుందని, ఇందులో ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియా సూలే పాల్గొనకపోవచ్చని సమాచారం.

# నాకు తెలియదు సునేత్రకు డిప్యూటీ సీఎంపై శరద్ పవార్

**మహారాష్ట్ర :** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా దివంగత అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ ఎంపీ సునేత్ర పవార్ ప్రమాణ స్వీకారం చేయడంపై ఎన్‌సీపీ-ఎస్‌సీపీ అధినేత శరద్ పవార్ స్పందించారు. ఆ విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. తనకు కూడా మీడియా ద్వారానే విషయం తెలిసిందని పేర్కొన్నారు. శనివారం బారామతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పలు వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీపీకి చెందిన రెండు వర్గాలు ఏకమవ్వాలన్నదే అజిత్ పవార్ ఆశయమని తెలిపారు.'ప్రమాణ స్వీకారం గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు. మీడియాలో వచ్చిన వార్తల ద్వారానే మేము తెలుసుకున్నాం. ఆ విషయంపై నాకు ఏమీ తెలియదు. ఈ నిర్ణయం పార్టీ స్థాయిలో తీసుకుని ఉండవచ్చు. ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే వంటి కొందరు నేతలు ఈ అంశంలో చొరవ తీసుకున్నారు అనుకుంట. వారు ఏదో నిర్ణయం తీసుకుని ఉండవచ్చు' అని శరద్ పవార్ తెలిపారు.అజిత్ పవార్ మరణం అనంతరం వెంటనే రాజకీయ నిర్ణయాలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించగా, ముంబయిలోని మహాయుతి ప్రభుత్వ నేతల స్థాయిలో నిర్ణయాలు జరుగుతున్నాయని శరద్? పవార్ తెలిపారు. 'కుటుంబంలో ఏదైనా సమస్య వస్తే కుటుంబం మొత్తం కలిసే ఉంటుంది. కుటుంబంలో ఎలాంటి సమస్యలు లేవు. ఈ చర్చలన్నీ ఇక్కడ జరగడం లేదు. అవన్నీ ముంబయిలోనే జరుగుతున్నాయి. ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే సహా ఇతర సీనియర్ నేతలు ఈ అంశాలపై చర్చిస్తున్నారు. జరగుతున్న పరిణామాలు అవన్నీ వారి తీసుకున్న నిర్ణయాల్లాగే కనిపిస్తున్నాయి. దీనిపై నేను వ్యాఖ్యానించను' శరద్ పవార్ అన్నారు.అజిత్ పవార్ కోరిక




నెరవేరాలని భావిస్తున్నట్లు శరద్ పవార్ తెలిపారు. 'అజిత్ పవార్, శశికాంత్ శిందే, జయంత్ పాటిల్ రెండు వర్గాల విలీనంపై చర్చలు ప్రారంభించారు. విలీనానికి తేదీ కూడా నిర్ణయించారు. ఫిబ్రవరి 12న విలీనం జరగాల్సి ఉంది. అయితే, ఆ తేదీకి ముందే అజిత్ మనలను విడిచి వెళ్లిపోయారు అజిత్ పవార్ ప్రజా సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, వారికి న్యాయం దక్కేలా పనిచేసేవారు. బారామతి ప్రజలు ఎప్పుడూ ఆయనకు అండగా నిలిచారు. ఆయన తన బాధ్యతల్లో ఎప్పుడూ వెనుకాడలేదు. ఆయన మృతి మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఈ పరిస్థితుల్లో మనం ధైర్యంగా ముందుకు సాగాలి. ప్రజల బాధలు తగ్గించే దిశగా పనిచేయాలి. ఆయన అనుసరించిన విలువలు, విధానాలను కొనసాగించాలి. ఆయన కుటుంబంలోని కొత్త తరం తప్పకుండా ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తుందని నాకు నమ్మకం ఉంది' అని శరద్ పవార్ అన్నారు. ఇక రెండు ఎన్‌సీపీ వర్గాల విలీనమైతే ఎన్‌డీఏలో చేరుతారా? అని అడగ్గా, ఇవన్నీ మీడియా వైపు జరుగుతున్న చర్చలే అని ఇక్కడ అలాంటిదేమి లేదని శరద్ పవార్ స్పష్టం చేశారు..ఈనెల 27న జరిగిన విమాన ప్రమాదంలో ఎన్?సీపీ అధినేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. దీంతో ఎన్‌సీపీ రెండువర్గాలు విలీనమయ్యే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరిగింది. అయితే అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనుండటంతో ఎన్?సీపీ వర్గాల విలీనం దాదాపు లేనట్లే అనే తెరపైకి వచ్చింది.

అయితే సునేత్రా పవార్ మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఆమె తన కుమారుడితో కలిసి దక్షిణ ముంబయిలోని దేవగిరి నివాసానికి చేరుకున్నారు. శనివారం మధ్యాహ్నం సమావేశం కానున్న ఎన్?సీపీ శాసనసభాపక్షం, సునేత్రాపవార్‌ను తమనేతగా ఎన్నుకోనుందని ఆ పార్టీ సీనియర్ నేత ఛగన్ బుజ్‌బల్ తెలిపారు. అజిత్ పవార్ కుటుంబం, ఎన్?సీపీ ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు బీజేపీ మద్దతు ఉంటుందని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కష్టకాలంలో అజిత్ పవార్ కుటుంబానికి, ఎన్?సీపీకి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ సభలోనూ సభ్యురాలు కానీ సునేత్రా పవార్ అజిత్ పవార్ మృతితో ఖాళీ అయిన బారామతి ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉంది.

# ఈసారి నేను అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయం

**చెన్నై:** డీఎండీకే ఫీనిక్స్ పక్షి లాంటిందని, పడిలేచిన కెరటంలా మళ్ళీ పైకొస్తుందని, ఈసారి తాను అసెంబ్లీలో అడుగుపెట్ట డం తథ్యమని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత ధీమా వ్యక్తం చేశారు. తెన్‌కాశి జిల్లా ఆలంకులం వద్ద రోడ్‌షోలో ఆమె మాట్లాడుతూ డీఎండీకే ఫినిక్స్ పక్షి లాంటిదని అలాగే తమ పార్టీ సుస్థిరంగా ఉంటుందన్నారు. విజయకాంత్ ముఖ్యమంత్రి అయ్యుంటే ఐదేళ్లపాటు పరిపాలించి ప్రజలకు సేవలందించి



ఉండేవారని, అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రజలందరి హృదయాల్లో శాశ్వతస్థానం సంపాదించుకున్నారన్నారు.పార్టీ శ్రేణులంతా ఎదురుచూస్తున్నట్లే త్వరలో ఓ మంచి కూటమిలో పార్టీ స్థానం సంపాదించుకుని ఎన్నికల్లో విజయ ఢంకాను మోగిస్తుందని ఆమె పేర్కొ న్నారు. ఆలంకులం వద్ద తనకు స్వాగతం పలుకుతూ అసెంబ్లీ ముందు తాను నిలిచి ఉన్నట్లు బ్యానర్‌ను పోలీసులు తొలగించారని, బ్యానర్ తొలగించినంత మాత్రానా తాను అసెంబ్లీకి వెళ్ళలేనా అని ప్రశ్నించారు. పార్టీ యువజన విభాగం కార్యదర్శి విజయ ప్రభాకరన్ కూడా ప్రసంగించారు

# పశ్చిమ బెంగాల్‌లో కూలిన వంతెన మమతా ప్రభుత్వంపై బీజేపీ ఫైర్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో ఒక బ్రిడ్జి కూలిపోయింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఈ సంఘటన నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై బీజేపీ మండిపడింది. ఆ రాష్ట్రంలో కూలిన వంతెనల జాబితాను బయటపెట్టింది. ) పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సీతల్‌కుచి బ్లాక్‌లోని దేబ్‌నాథ్‌పారా ప్రాంతంలో ఒక వంతెన కూలిపోయింది. పాత వంతెనపై భారీ వాహనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు.కాగా, అధికార తృణముల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై బీజేపీ మండిపడింది. మమతా బెనర్జీ పాలనలో పలు వంతెనలు కూలినట్లు ఆరోపించింది. మఝేర్‌హాట్ వంతెన, వివేకానంద ఫ్లైఓవర్, ఉల్టాడంగా ఫ్లైఓవర్, మంగంజ్ కెనాల్ వంతెన, కాక్‌ద్వీప్ వంతెనతో సహా పలు ప్రధాన బ్రిడ్జీలు కూలడాన్ని ప్రస్తావించింది. 'మమత పాలనలో చాలా వంతెనలు నరకానికి దారులుగా మారాయి' అని ఎక్స్ పోస్ట్‌లో బీజేపీ విమర్శించింది.

## బలూచిస్తాన్‌లో బీఎల్‌ఏ కాల్పులు 10 మంది పాక్ పోలీసులు, 37 మంది బీఎల్‌ఏ ఉద్యమకారులు మృతి

**పాకిస్తాన్ :** ఆధీనంలో ఉన్న ప్రత్యేక ప్రాంతం బలూచిస్తాన్‌లో ఆ ప్రాంతానికి చెందిన తిరుగుబాటు సంస్థ బీఎల్‌ఏ (బలూచ్ లిబరేషన్ ఆర్మీ) పాక్ భద్రతా సిబ్బందిపై దాడులకు దిగింది. దీంతో పాక్ పోలీసులు కూడా ఎదురుదాడులకు దిగారు. ఈ కాల్పుల్లో 10 మంది పాక్ పోలీసులు మరణించగా, 37 మంది వరకు బీఎల్‌ఏ ఉద్యమకారులు మరణించినట్లు తెలుస్తోంది. బలూచిస్తాన్ ప్రాంతంలోని ఐదు జిల్లాలకు చెందిన 12 ప్రదేశాల్లో, ఏకకాలంలో 'ఆపరేషన్ హీరోఫ్' పేరుతో బీఎల్‌ఏ దాడులకు దిగింది.పాకిస్తాన్ ఆర్మీ, భద్రతా సిబ్బందిపై గన్స్, ఇతర ఆయుధాలతో దాడి చేయడంతోపాటు ఆత్మాహుతి దాడులకు దిగింది.

# వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు పై - తిరువూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు







**నివాస్ న్యూస్ : ఫిబ్రవరి.1 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబుపై తిరువూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు
అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com